# ప్రతిపక్షం

www.prathipaksham.in

బుధవారం 08.10.2025 | Published from: Hyderabad | సంపుటి: 18 సంచిక: 198 పేజీలు:12 వెల రూ. 5/-




ఆసిస్ పర్యటన కోసం రోహిత్ భారీ ప్లాన్ 12


@prathipaksham | prathipaksham tv telugu


# బీసీ వాటాపై నేడు విచారణ

## హైకోర్టు ముందుకు రిజర్వేషన్ కేసు



- కోర్టులో బలంగా వాదనలు వినిపించాలి
- 42 శాతం బీసీలకు రిజర్వేషన్ దక్కాల్సిందే
- అది వారి రాజ్యాంగబద్ధమైన హక్కు
- మంత్రులతో భేటీలో సీఎం రేవంత్ రెడ్డి
- ప్రతిష్టాత్మకంగా తీసుకున్న తెలంగాణ సర్కార్
- వాదనలు వినిపించనున్న అభిషేక్ సింఘ్వీ
- స్వయంగా విన్నవించిన డిప్యూటీ సీఎం, మంత్రులు
- సీఎం క్యాంప్ కార్యాలయంలో కీలక సమావేశం

ప్రతిపక్షం స్టేట్ బ్యూరో

**హైదరాబాద్, అక్టోబర్ 7:** బీసీ రిజర్వేషన్ల అంశాన్ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. బీసీలకు రిజర్వేషన్ కల్పించే అంశంపై అడుగడుగునా జాగ్రత్తలు తీసుకుంటున్న ప్రభుత్వం సుప్రీంకోర్టు, హైకోర్టులో కేసు గెలిచేందుకు తన సర్వశక్తులు ఒడ్డుతోంది. సోమవారం సుప్రీంకోర్టులో బీసీ రిజర్వేషన్ల కేసు విచారణ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి సూచన మేరకు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు పొన్నం ప్రభాకర్, వాకిటి శ్రీహరి ముందు రోజే ఢిల్లీ వెళ్లి న్యాయ నిపుణులు, ఉన్నతాధికారులతో చర్చించారు. సుప్రీంకోర్టులో ప్రముఖ న్యాయ కోవిదుడు అభిషేక్ సింఘ్వీ, సిద్ధార్థ దవే వాదనలు వినిపించారు. డిప్యూటీ సీఎం, మంత్రులు స్వయంగా వాదనలను ప్రత్యక్షంగా పర్యవేక్షించారు. బుధవారం హైకోర్టులో విచారణ నేపథ్యంలో స్వయంగా హాజరు కావలసిందిగా అభిషేక్ సింఘ్విని సీఎం రేవంత్ రెడ్డి

..:: మిగతా 2లో



# 'కాళేశ్వరం' బ్యారేజీల పునరుద్ధరణ

కాళేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్ పథకం కింద మేడిగడ్డ, అన్నారం, సుందిల్ల బ్యారేజీల పునరుద్ధరణ ఎన్‌డీఎస్ఏ నివేదిక ప్రకారం జరుగుతుందని ఉత్తమ్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఇప్పటికే జాతీయ సంస్థలు, నిపుణ సంస్థలను పునరుద్ధరణ పనులలో పాల్గొనమని కోరామని చెప్పారు. ప్రముఖ ఐఐటీ ప్రధాన సాంకేతిక భాగస్వామిగా వ్యవహరించే చాన్స్ ఉందని, ఇది తెలంగాణ నీటి పారుదల శాఖకు చెందిన చీఫ్ డిజైన్ ఆర్గనైజేషన్ (సీడీఓ) తో కలిసి పని చేస్తుందని వివరించారు. 'ప్రధాన ఐఐటీ బృందం నిర్మాణ రూపకల్పన, పరీక్షలు, పునరుద్ధరణ ప్రణాళికను చేపడుతుందన్నారు.పూర్తి పునరుద్ధరణ ఒక సంవత్సరంలో పూర్తవుతుందని తెలిపారు.

## మేడిగడ్డ, అన్నారం, సుందిల్లకు రిపేర్

- ఎన్‌డీఎస్ఏ నివేదిక ప్రకారం పనులు
- 'ప్రాణహిత-చేవెళ్ల'పై 22 లోగా నిర్ణయం
- రెండు మార్గాలను పరిశీలిస్తున్న నిపుణులు
- డిసెంబర్ 2027 నాటికి ఎస్ఎల్‌బీసీ పూర్తి
- ఈ టన్నెల్ రాష్ట్ర 'నీటి పారుదల'లోనే కీలకం
- సాంకేతిక భాగస్వామిగా ప్రముఖ ఐఐటీ
- మీడియాతో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి
- పెండింగ్‌ప్రాజెక్టులపై ఉన్నతాధికారులతో సమీక్ష
- సమ్మక్క–సారక్క ప్రాజెక్టు పురోగతిపైనా చర్చ
- కేడబ్ల్యూడీటీ -II ముందు విచారణలపైనా ఆరా

ప్రతిపక్షం స్టేట్‌బ్యూరో

**హైదరాబాద్, అక్టోబర్ 7:** 'ప్రాణహిత-చేవెళ్ల' ప్రాజెక్టులో తుమ్మిడి హెట్టి భాగాన్ని మొదటి అంశంగా తీసుకుంటూ, ఇంజనీరింగ్ బృందాలు రెండు ప్రత్యామ్నాయ కాలువ మార్గాలను పరిశీలిస్తున్నాయని నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. ఏ మార్గాన్ని ఎంచుకోవాలనే నిర్ణయం ఈ నెల 22 నాటికి తీసుకుంటామన్నారు. మంగళవారం ఆయన సచివాలయంలో ఉన్నతాధికారులతో విస్తృత సమీక్ష నిర్వహించిన అనంతరం మీడియాతో మాట్లాడారు. 'డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ప్రాణహిత -చేవెళ్ల సుజల స్రవంతి' ప్రాజెక్టు, శ్రీశైలం లెఫ్ట్ బ్యాంక్ కాలువ (ఎస్ఎల్‌బీసీ) టన్నెల్, కాళేశ్వరం కింద మేడిగడ్డ, అన్నారం, సుందిల్ల బ్యారేజీలు రాష్ట్ర ప్రభుత్వ ప్రాధాన్యత జాబితాలో ఉన్నాయని తెలిపారు. 'మైలారం నుండి 71.5 కిలోమీటర్ల గ్రావిటీ కాలువ, 14 కిలోమీటర్ల సొరంగం ద్వారా సుందిల్లకు నీరు తరలించబడుతుంది. మరో మార్గం ప్రకారం మధ్యలో పంపింగ్ స్టేషన్ ఏర్పాటు చేసి ఎల్లంపల్లి ద్వారా నీటిని మళ్లించడం జరుగుతుంది. ఈ రెండు ప్రత్యామ్నాయాలు

..:: మిగతా 2లో



### బిహార్ లో కొత్త పొత్తు!?

బిహార్ లో వచ్చే నెలలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల లో కొత్త పొత్తు కుదిరే అవకాశాలు మెండుగా ఉన్నాయి. కేంద్ర మంత్రి చిరాగ్ పాశ్వాన్ నేతృత్వంలోని లోక్ జనశక్తి పార్టీ, ఎన్నికల వ్యూహకర్త ప్రశాంత్ కిషోర్ నేతృత్వంలోని జన్ సూరజ్ పార్టీ కూటమి కట్టనున్నట్లు ప్రచారం జరుగుతోంది

11



### పాకిస్తాన్‌లో రైలుపై బాంబు దాడి

పాకిస్తాన్ లో జాఫర్ ఎక్స్‌ప్రెస్ రైలు లక్ష్యంగా బలూచిస్తాన్ రెబల్స్ దాడికి పాల్పడ్డారు. సింధ్-బలూచిస్తాన్ సరిహద్దులో సుల్తాన్‌కోట్ ప్రాంతంలో క్వెట్టా వైపుగా రైలు వెళ్తున్న సమయంలో పట్టాలపై ముందుగానే అమర్చిన పేలుడు పదార్థాలను పేల్చేశారు.

11



# సమసిన మంత్రుల వివాదం!

- రంగంలోకి దిగిన టీపీసీసీ చీఫ్
- మహేశ్ కుమార్ తో ఎస్సీ ఎమ్మెల్యేల భేటీ
- ఇద్దరితో ఫోన్ లో మాట్లాడిన టీపీసీసీ చీఫ్
- వివాదానికి ముగింపు పలకాలని సూచన
- నేడు మరో మారు మంత్రులతో భేటీ


ప్రతిపక్షం స్టేట్ బ్యూరో

**హైదరాబాద్, అక్టోబర్ 7 :** మంత్రులు అడ్లూరి లక్ష్మణ్, పొన్నం ప్రభాకర్ మధ్య వివాదాన్ని సద్దుమణిగించేందుకు పీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్ గౌడ్ రంగంలోకి దిగారు. ఇద్దరు మంత్రుల మధ్య వివాదం ఇంకా పెద్దది కాకుండా ఉండేందుకు ఇద్దరితో ఫోన్‌లో మాట్లాడారు. వివాదాన్ని మరింత జటిలం చేయవద్దని సూచించారని తెలిసింది. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో జరిగిన ఓ కార్యక్రమంలో మంత్రి పొన్నం ప్రభాకర్ తనపై అనుచిత వ్యాఖ్యలు చేశారనే ప్రచారంపై మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ స్పందించారు. తనపై చేసిన వ్యాఖ్యల మీద

..:: మిగతా 2లో

# భౌతికశాస్త్రంలో ముగ్గురికి నోబెల్

- జాన్ క్లార్క్, మైఖేల్ దేవరేట్, మార్టినిస్
- సంయుక్తంగా అందుకోనున్న శాస్త్రవేత్తలు
- స్టాక్‌హోమ్ లో ప్రకటించిన నిర్వాహకులు
- 'ఎనర్జీ క్వాంటిజేషన్ డిస్కవరీ'కి గుర్తింపు




**స్టాక్‌హోమ్ (స్వీడన్), అక్టోబర్ 7 :** ఈ యేడాది భౌతికశాస్త్రంలో ముగ్గురు శాస్త్రవేత్తలకు నోబెల్ బహుమతి దక్కింది. జాన్ క్లార్క్, మైఖేల్ హెచ్ దేవరేట్, జాన్ ఎం మార్టినిస్‌కు సంయుక్తంగా అవార్డును ప్రకటించారు. ఎలక్ట్రిక్ సర్క్యూట్‌లో సంభవించే ఎనర్జీ క్వాంటిజేషన్‌పై చేపట్టిన డిస్కవరీకి గుర్తింపుగా వారిని ఈ పురస్కారం వరించింది. ఓ చిప్‌పై నిర్వహించిన పరీక్షల ద్వారా క్వాంటమ్ ఫిజిక్స్ గురించి శాస్త్రవేత్తలు వెల్లడించారు. క్వాంటమ్ మెకానికల్ టన్నెలింగ్ గురించి కూడా ఎలక్ట్రిక్ సర్క్యూట్ ద్వారా పరీక్షించారు. క్వాంటమ్ మెకానికల్ లక్షణాల గురించి మాక్రోస్కోపిక్ స్థాయిలో పరీక్షలు చేపట్టవచ్చని వీరు నిరూపించారు. కంప్యూటర్ మైక్రో చిప్స్‌లో ఉండే ట్రాన్సిస్టర్స్ ఆధారంగా క్వాంటమ్ టెక్నాలజీ ఎంత ప్రభావితమైందో అర్థం చేసుకోవచ్చు. రాబోయే తరాలకు చెందిన క్వాంటమ్ టెక్నాలజీ డెవలప్ చేసే రీతిలో పరిశోధనలు జరిగినట్లు నోబెల్ కమిటీ పేర్కొన్నది. క్వాంటమ్ క్రిప్టోగ్రఫీ, క్వాంటమ్ కంప్యూటర్స్,క్వాంటమ్ సెన్సార్స్ అంశాల్లో శాస్త్రవేత్తల అధ్యయనం ఉపయోగపడుతుందని కమిటీ తెలిపింది.



### నేనేమీ భయపడడం లేదు!

సీజేఐ గవాయ్‌పై షూ విసిరేయబోయే ఘటన పట్ల తానేమీ పశ్చాతాపం పడడం లేదని అడ్వకేట్ రాకేశ్ కిషోర్ అన్నారు. గవాయ్‌పై షూ విసిరేయబోయిన ఘటన గురించి మీడియాతో ఆ లాయర్ మాట్లాడారు.

11




# ఎన్నికల సంఘం కొత్త సంస్కరణలు

- తక్షణమే ఇవి అమలులోకి వస్తాయి
- పారదర్శకత, ఓటర్ల సౌకర్యం కోసమే
- రాజకీయ పార్టీలతో సీఈఓ సమావేశం
- అందరూ పాటించి సహకరించాలని వినతి

ప్రతిపక్షం స్టేట్ బ్యూరో

**హైదరాబాద్, అక్టోబర్ 7:** జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గ ఉప ఎన్నిక షెడ్యూల్ ప్రకటించిన నేపథ్యంలో, ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి మంగళవారం వివిధ రాజకీయ పార్టీ ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. బీజేపీ, కాంగ్రెస్, బీఆర్ఎస్, ఆమ్ ఆద్మీ పార్టీ, మజ్లిస్ తదితర పార్టీల ప్రతినిధులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఉప ఎన్నిక సీఈసీ జ్ఞానేశ్‌కుమార్ ప్రవేశపెట్టిన కొత్త ఎన్నికల సంస్కరణలతో ఉంటుందని సీఈఓ తెలిపారు. ఈ సంస్కరణలు తొలిసారిగా బిహార్ అసెంబ్లీ ఎన్నికలలోనూ, దేశవ్యాప్తంగా జరుగుతున్న ఎనిమిది అసెంబ్లీ నియోజకవర్గాల ఉప ఎన్నికలలోనూ అమలుకి వస్తున్నాయని

..:: మిగతా 2లో

# గ్రూప్-1 నియామకాలపై స్టే ఇవ్వలేం



- నిరాకరించిన సుప్రీంకోర్టు ధర్మాసనం
- హైకోర్టు డివిజన్ బెంచ్ దే తుది నిర్ణయం
- దానికి అనుగుణంగానే నియాకాలు ఉండాలి
- విచారణ త్వరగా పూర్తి చేయాలని ఆదేశం

ప్రతిపక్షం స్టేట్ బ్యూరో

**హైదరాబాద్, అక్టోబర్ 7:** తెలంగాణ గ్రూప్1 నియామకాలపై స్టే ఇచ్చేందుకు సుప్రీంకోర్టు నిరాకరించింది. హైకోర్టు డివిజన్ బెంచ్ ఇచ్చే తుది ఉత్తర్వులకు అనుగుణంగా నియామకాలు ఉండాలని స్పష్టం చేసింది. గ్రూప్1 నియామకాలపై హైకోర్టు డివిజన్ బెంచ్ ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వులపై పలువురు అభ్యర్థులు ఉన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులకు అనుగుణంగా ఎంపికైన వారికి నియామక పత్రాలు అందిచడంపై స్టే ఇవ్వాలని వారు కోరారు. ఈ పిటిషన్ మీద జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోయమాల్య బాగ్చి ధర్మాసనం విచారణ జరిపింది. సింగిల్ జడ్జి ఇచ్చిన ఉత్తర్వులపై డివిజన్ బెంచ్ మధ్యంతర ఆదేశాలు ఇవ్వడంపైనా అభ్యర్థుల తరపు న్యాయవాది అభ్యంతరం తెలిపారు. వాదనల అనంతరం స్టే ఇచ్చేందుకు సుప్రీంకోర్టు నిరాకరించింది. ఈ కేసుకు సంబంధించిన ప్రధాన పిటిషన్లన్నీ కూడా హైకోర్టు డివిజన్ బెంచ్‌లో ఈనెల 15న విచారణకు రానున్న నేపథ్యంలో జోక్యం చేసుకోవడానికి నిరాకరిస్తున్నట్లు ధర్మాసనం తెలిపింది. ఈలోగా చేపట్టిన నియామకాలు అన్ రిట్ అప్పీల్స్‌పై ఇచ్చే ఫలితానికి లోబడి ఉంటాయని, హైకోర్టు ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వులను పాటించాలని ధర్మాసనం సూచించింది. అవకాశం ఉన్నంత త్వరగా పిటిషన్లపై విచారణ ముగించి తగిన ఆదేశాలు ఇవ్వాలని ధర్మాసనం సూచించింది. ఈ కేసుకు ప్రాధాన్యత ఇచ్చి విచారణ పూర్తి చేయాలని

..:: మిగతా 2లో

# అత్యుత్తమ రీసెర్చ్ వర్సిటీగా 'సమ్మక్క– సారక్క'

- రూ.800 కోట్ల నిధులు కేటాయింపు
- కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్

..:: 2లో





### బస్సుపై విరిగిపడిన కొండ చరియలు

కొండ చరియలు విరిగిపడటంతో టూరిస్ట్ బస్సులో ఉన్న 15 మంది అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. ఈ ప్రమాదంలో మరికొంత మంది గాయపడగా.. శిథిలాల కింద ఇంకొందరు చిక్కుకుపోయారు.

11